@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం 20, ఫిబ్రవరి 2024 | పేజీలు: 04

## గ్రూప్-1 కొత్త
# నోటిఫికేషన్

### జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. గత ఏడాది ప్రకటన రద్దు

- 563 పోస్టులు.. 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తులు..
- గతంలో పరీక్ష రాసిన వారూ అప్లై చేసుకోవాలి
- మే/జూన్‌లో ప్రిలిమ్స్, సెప్టెంబరు/అక్టోబరులో మెయిన్స్

నేటి ఫోకస్ న్యూస్,
హైదరాబాద్-ఫిబ్రవరి 19:

**నిరుద్యోగులు ఎంతో** కాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి సర్కారు కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. గత నోటిఫికేషన్‌పై సుప్రీం కోర్టులో నడుస్తున్న కేసును ఉపసంహరించుకోవడానికి అత్యున్నత న్యాయస్థానం సోమవారం అనుమతి ఇచ్చింది. దీంతో పాత నోటిఫికేషన్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ వెంటనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసింది. గ్రూప్-1 మిగతా 2లో..




## హారిజాంటల్ రిజర్వేషన్లు
# దారుణం

- రోస్టర్ పాయింట్ల రద్దుతో ఆడబిడ్డలకు అన్యాయం... తక్షణమే జీవో 3ను వెనక్కి తీసుకునేలా ఆదేశించండి
- సోనియా, ఖర్గేలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖలు..

2







## మూసీ ప్రక్షాళనకు
# సిద్ధమవండి

### నదీ పరివాహక అభివృద్ధిపై సీఎం సమీక్ష..
### తొలుత నదిని క్లీనింగ్ చేయాలని సూచన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 19:

**మూసీనది ప్రక్షాళన, అభివృద్ధి ప్రాజెక్టుకు** వడివడిగా అడుగులు పడుతున్నాయి. సోమవారం నానక్‌రాంగూడలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రాజెక్టుపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూసీ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెచ్ ఎండీఏ కమిషనర్ దానకిశోర్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ మిగతా 2లో..





## మరోమారు ఢిల్లీకి
# సీఎం రేవంత్..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి19:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరపనున్నారు. మిగతా 2లో..

## తెలంగాణలో అంతర్జాతీయ సంస్థ
# భారీ పెట్టుబడి

- రూ.6వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రెన్యూ సిస్
- సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్ల ఏర్పాటు
- రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం

వివరాలు 02లో..




## నేటి నుంచి సమతా కుంభ్
# బ్రహ్మోత్సవాలు

### సీఎం రేవంత్‌కు చిన్నజీయర్ స్వామి ప్రత్యేక ఆహ్వానం..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి19:

**ముచ్చింతల్‌లోని రామానుజ** విగ్రహం, సమతా స్ఫూర్తిని చాటుతున్న తీరును విశదీకరించారు. ఈ దివ్యభవ్య కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతానని చిన్నజీయర్ స్వామీజీతో చెప్పడంతో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు పోలీసు ఉన్నతాధికారులు. శంషాబాద్ మండలం ముచింతల్‌లో 20వ తేదీ నుండి 3మార్చి వరకు భగవద్ రామానుజుల "సమతా కుంభ్-2024" నిర్వహించనున్నారు. ఈ మిగతా 2లో..



## నేటినుంచి బిజెపి
# ప్రచార రథయాత్రలు

- పలు నియోజకవర్గాల్లో ముమ్మర ప్రచారం
- లోక్‌సభ సీట్లు లక్ష్యంగా ప్రచారపర్వం
- నేడు భాగ్యలక్ష్మి ఆలయం వద్ద రథాలకు పూజలు




వివరాలు 02లో..

BHARAT RASHTRA SAMITHI
BRS
భారత రాష్ట్ర సమితి

# బీఆర్ఎస్, బీజేపీ పొత్తు!

2

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

# గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

పోస్టుల భర్తీకి సంబంధించి గత నోటిఫికేషన్‌లో 503 పోస్టుల భర్తీకి ప్రకటన ఇవ్వగా.. ఇప్పుడు మరో 60 పోస్టులను పెంచి.. మొత్తం 563 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో 18 విభాగాలకు చెందిన కొలువులు ఉన్నాయి. అన్ని పోస్టులకు సంబంధించి సర్కారు రెండేళ్ల వయోపరిమితిని పెంచింది. అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలి. గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే వారు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు రూ.200 చెల్లించాలి. అభ్యర్థులు ఈ నెల 23 నుంచి వచ్చే నెల 14న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు చేసుకునేందుకు సమయం ఇచ్చారు. మార్చి 23 నుంచి 27 మధ్య దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వనున్నారు. ఈ ఏడాది మే లేదా జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష.. సెప్టెంబరు లేదా అక్టోబరులో మెయిన్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. పరీక్షల తేదీలను తర్వాత ప్రకటించనున్నారు. ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ ప్రశ్నల విధానంలో, మెయిన్ పరీక్షను రాతపూర్వకంగా సమాధాలు ఇచ్చే ప్రశ్నల పద్ధతిలో నిర్వహిస్తారు. ఈ పోస్టుల భర్తీలో 95 శాతం స్థానికత రిజర్వేషన్‌ను అమలు పరచనున్నారు. 33 జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రిలిమినరీ పరీక్ష ద్వారా మెయిన్‌కు ఒక పోస్టుకు 50 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ప్రిలిమినరీ పరీక్షను 150 మార్కులకు, మెయిన్ పరీక్షను 900 మార్కులకు నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలు ఉండవు. గత ప్రభుత్వం 503 గ్రూప్–1 పోస్టుల భర్తీ కోసం 2022 ఏప్రిల్ 26న నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పోస్టుల భర్తీ కోసం రెండు సార్లు ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. మొదటిసారి పేపర్ లీక్ కావడంతో పరీక్షను రద్దు చేశారు. రెండోసారి బయోమెట్రిక్ హాజరును తీసుకోలేదని, అధికారులు నిబంధనలను పాటించలేదని అభ్యర్థులు హైకోర్టులో కేసు వేశారు. దాంతో పరీక్షను రద్దు చేయాలని కోర్టు ఆదేశించింది. దీనిపై గత ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రించింది. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసును వెనక్కి తీసుకుని, కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది.

## నేటి నుండి 'సమతా కుంభ్-2024'

# బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

మహోత్సవానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, జీయర్ సంస్థల ముఖ్యులు ఎర్నేని రామారావులు కలసి ఆహ్వానించారు.సమతా కుంభ్ 2024 మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్. ఈ సందర్భంగా ఫిబ్రవరి 19న ఉదయం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు స్వామీజీ. ముఖ్యమంత్రికి మంగళాశాసనాలు అందించారు.శ్రీ రామానుజాచార్య–108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. జగదాచార్యులైన భగవత్ రామానుజుల జీవిత విశేషాలను ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. తప్పకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసి రామానుజుల దివ్య మూర్తిని దర్శించుకుంటామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించారు త్రిదండి చిన్నజీయర్. దానికంటే ముందు స్వామీజీని సీఎం రేవంత్ మర్యాదకపూర్వకంగా స్వాగతం పలికారు. ఆ తరువాత కాసేపు ఆధ్యాత్మిక తత్వంతో ముచ్చటించుకున్నారు.

## హారిజాంటల్ రిజర్వేషన్లు

# దారుణం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి 19:

ప్రభుత్వ ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలతో పాటు దివ్యాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం చేసేలా ఉన్న జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి రాసిన లేఖలను కవిత సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం జీవో 41, 56లను జారీ చేసిందన్నారు. పాత విధానం ప్రకారం మహిళలకు కచ్చితంగా 33 శాతం ఉద్యోగాలతో పాటు అదనంగా మరిన్ని ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉండేదన్నారు. హారిజాంటల్ రిజర్వేషన్ విధానంతో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసే జీవో 3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు.

## ఇద్దరు విద్యుత్

# డీఈలపై వేటు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి19:

విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఇద్దరు డీఈలపై వేటు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ అయ్యారు. కాగా.. ఎల్ సీలు తీసుకోవడం, నిరంతర విద్యుత్ సరఫరాలో గోపాలకృష్ణ నిర్లక్ష్యం బయటపడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రమైన గచ్చిబౌలి డీఈగా గోపాలకృష్ణ దీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. అయితే ఆయనపై ఇంతకుముందు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆయన అలానే కొనసాగాడు. కానీ ఈసారి మాత్రం ఆయన చర్యలను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది.మరోవైపు మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు.. వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్య పాత్ర వహించడంతో ఆయనకు వేటు తప్పలేదు. చేసిన నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించుకున్నారు. మరోవైపు.. సైబర్ సిటీ, నల్లగొండ ఎస్ఈలకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చారు అధికారులు. దక్షిణ డిస్కం సీఎండి ముాష్రాఫ్ అలీపై కఠిన చర్యలు తీసుకోనుంది.

# మూసీ ప్రక్షాళనకు సిద్ధమవండి

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా అధికారులు నగరంలోని 55 కిలోమీటర్ల మార్గంలో ఉన్న మూసీనదీ పరీవాహక ప్రాంతాలు సరిహద్దులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ప్రక్షాళనకు చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా తొలగించాల్సిన నిర్మాణాలపైన కూడా ఈ సందర్భంగా చర్చించినట్టు తెలిసింది. అనంతరం సీఎం మాట్లాడుతూ వీలైనంత త్వరగా మూసీ అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభించేందుకు కసరత్తు చేపట్టాలని అధికారులకు చెప్పారు. మొదట క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. మూసీ అభివృద్ధికి ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రస్తుతం ఆ పనులపై దృష్టి సారించింది. మూసీ నదిని మూడు ప్రధాన విభాగాలుగా విభజించి పనులు చేపట్టేందుకు అధికారులు ఇప్పటికే కార్యాచరణ చేపట్టారు.

అందంగా.. ఆహ్లాదంగా...

హైదరాబాద్ మహానగరానికి పడమటి నుంచి తూర్పు వరకు



మెలికలు తిరుగుతూ వడ్డాణం అలంకరించినట్టుండే మూసీనది నిజాం కాలంలో పరవళ్లు తొక్కింది. నగరంలో 55 కిలోమీటర్ల పొడవుతో విస్తరించి ఉన్న మూసీనదికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు గతంలోనే మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినా పెద్దగా పురోగతి లేదు. ప్రసుత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంతో మళ్లీ ఆశలు చిగురించాయి. మూసీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తూర్పు%--%పడమర మధ్య మెట్రో మార్గం నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

మరోవైపు లండన్‌లోని థేమ్స్ నదిలా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మూసీ అభివృద్ధికి ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలు సైతం ముందుకొస్తున్నాయి. సింగపూర్‌కు చెందిన ఓ సంస్థ ప్రభుత్వంతో ఇటీవల సంప్రదింపులు జరిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మూసీకి రెండువైపులా ఎమ్యూస్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్ బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్ ఇలా అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి చేస్తారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని చారిత్రక కట్టడాలైన చార్మినార్, తారామతి బారదరీ, ఇతర పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక టూరిజం సర్క్యూట్ కూడా డిజైన్ చేస్తున్నారు. పీపీపీ పద్ధతిలో ఈ ప్రాజెక్టును ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు.

## తెలంగాణలో అంతర్జాతీయ సంస్థ

# భారీ పెట్టుబడి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి19:

తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ స్థాయి సంస్థ ముందుకొచ్చింది. రూ. 6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూ సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం నాడు ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్ సిటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కర్నాటక, మహారాష్ట్రలో ఆ సంస్థకు తయారీ యూనిట్లు ఉన్నప్పటికీ అదిపెద్ద తయారీ యూనిట్?ను హైదరాబాద్‌లో నెలకొల్పాలని ఆ సంస్థ నిర్ణయం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గానూ కావాల్సిన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీకి హబ్?గా మారుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని ప్రోత్సహిస్తుందని, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని తెలిపారు. అందుకోసం సమగ్ర ఇంధన పాలసీని రూపొందిస్తున్నామని ప్రకటించారు.అపోలో మైక్రోసిస్టమ్ సంస్థ యూనిట్ ఏర్పాటుకు భూమి పూజ హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ పార్కులో అపోలో మైక్రోసిస్టమ్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వెపన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల రానున్న మూడేళ్లలో దాదాపు 400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు కోర్ రంగాలుగా ఉన్నాయని, ఈ రంగాల్లో అనేక ఎంఎస్ఎంఈ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, సాఫ్రాన్, జీఈ ఏవియేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని వివరించారు. ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందుకుందని తెలియజేశారు.

# బీఆర్ఎస్, బీజేపీ పొత్తు!

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి19:

తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీజేపీ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుం దన్న దానిపైనా ఆలోచిస్తోంది. తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బాపు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు.అందుకే, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకున్నారు కేసీఆర్. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 7 పార్లమెంట్ సెగ్మెంట్లలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ఆధిక్యత కనిపించింది. అంటే, ఆ ఏడు పార్లమెంట్ స్థానాలపై గట్టిగా ఫోకస్ పెడితే కచ్చితంగా గెలవొచ్చనే భావనలో ఉందీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న నినాదం ఈ రెండు పార్టీలను బాగా దెబ్బతీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు టాపిక్ వెళ్లిపోయింది.

# సార్ మమ్మల్ని ఆదుకోండి..

### ■ సీఎం రేవంత్‌కు 2008 డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి19:

2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జులై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. 2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# నేటినుంచి బిజెపి ప్రచార రథయాత్రలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–ఫిబ్రవరి19:

ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణలో బీజేపీ ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. తమకు తొలి నుంచీ కలిసొచ్చే హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసేందుకు బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో... ఈసారి లోక్ సభ ఎన్నికలపై ప్రత్యేకంగా కమలం పార్టీ దృష్టి సారించింది. కొత్త సీట్ల సంగతి ఎలా ఉన్నా...గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా హిందూకార్డును ప్రయోగిస్తోంది..రథయాత్రకు బిజెపి మంగళవారం నుంచి శ్రీకారం చుట్టబోతోంది .ఈనెల 20 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టనుంది. చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రచార వాహనాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించనున్నారు. 5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్‌లలో జరిగే ఈ రథయాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంపై కన్నేసిన బీజేపీ.. దేశవ్యాప్తంగా ఎంపీసీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పైగా ఎన్డీఏ 400 సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ కేంద్ర అధినాయకత్వం రాష్ట్ర నేతలను ఆదేశించింది. అందులో భాగంగానే విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది. ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద జరిగి ప్రచార రథాల పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు ఎంపీలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ సహా పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ల్గ÷దరాబాద్ మినహాయించి 16 ఎంపీ స్థానాలను ఐదు క్లస్టర్లుగా రాష్ట్రాన్ని విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ స్థానాలు ఉండనున్నాయి. ఈ ఐదు క్లస్టర్లకు తెలంగాణలోని చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు. గ్యలక్ష్మి క్లస్టర్: ఈ కస్టర్ పరిధిలో మూడు ఎంపీ సెగ్మెంట్లు రానున్నారు. మంగళవారం భువనగిరిలో ప్రారంభం కానున్న రథయాత్ర 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్ లోయాత్ర ముగియనుంది. కొమురం భీం క్లస్టర్: పరిధిలోనూ రేపే యాత్ర ప్రారంభంకానుంది. ఆదిలాబాద్ జిల్లాలోని ముథోల్‌లోమొదలుకానుంది. ఈ కార్యక్రమానికి అస్సోం సీఎం హిమంతబిశ్వ శర్మ హాజరుకానున్నారు. ఈ యాత్ర సైతం 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగి నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ముగుస్తుంది.÷ూజరాజేశ్వరి క్లస్టర్: వికారాబాద్ జిల్లా తాండూరులో రేపు ఈ రథయాత్రను గోవా సీఎం ప్రమోద్ సావంత్ ప్రారంభించనున్నారు. 4 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలో ని 28 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కరీంనగర్‌లో యాత్ర ముగియనుంది. కృష్ణమ్మ క్లస్టర్ : నారాయణపేట జిల్లా మక్తల్‌లో రేపు ప్రారంభం కానున్న రథయాత్ర 3 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగి నల్లగొండలో ముగుస్తుంది .÷ూకతీయ?భద్రకాళి యాత్ర : ఇది ఈ నెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 3 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ములుగులో ముగుస్తుంది.

## మరోమారు ఢిల్లీకి

# సీఎం రేవంత్..

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే నామినేటెడ్ పదవులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఎంపీ అభ్యర్థులపై ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఎంపీ అభ్యర్థులపై కొంత వరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పదవుల కోసం కూడా పోటీ పెరిగింది. ఎమ్మెల్యే టిక్కెట్ దక్కని కొందరు కీలక నేతలు ఇప్పుడు ఎంపీ టిక్కెట్ రేసులో ఉన్నారు. చాలాకాలం నుంచి పార్టీలో పనిచేస్తున్నా ఎమ్మెల్యే టిక్కెట్ దక్కని నేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఈ అంశాలపైనా ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారని తెలుస్తోంది.

# చేతివృత్తుల వారు విశ్వకర్మతో ప్రయోజనం పొందండి..





◆ **జిల్లా కలెక్టర్ పి .ఉదయ్ కుమార్**

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 19**

సంప్రదాయ చేతి వృత్తులవారిని, హస్త కళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ.. వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో పీ.ఎం విశ్వకర్మ పథకంపై ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్), జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలను కలెక్టర్ వివరిస్తూ.. అర్హులైన విశ్వకర్మలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మీ సేవ కేంద్రాలు లేదా గ్రామపంచాయతీ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు వివరాలతో పాటు రేషన్ కార్డు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునేవారికి ఉపయుక్తం ఈ పథకం ఉంటుందని చెప్పారు. కమ్మరులు, స్వర్ణకారులు, వడ్రంగులు, శిల్పులు, స్వర్ణకారులు, చెప్పులు కుట్టేవారు, బుట్టలు, చాపలు, చీపుర్లు తయారు చేసేవారు, దర్జీలు, చేపల వలలు తయారు చేసేవారు, పూలదండలు తయారు చేసేవారు, చర్మకారులు, రజకులు, ఆయుధాలు తయారు చేసేవారు, చేతి వృత్తులు, హస్త కళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్నవారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతి వృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఏ కులానికి సంబంధించిన వారైనా సరే ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 7 రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ అందిస్తారని, శిక్షణా కాలంలో రోజుకు రూ.500 చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని వివరించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేస్తారన్నారు. లబ్ధిదారులకు రుణ సహాయం కింద రెండు విడుతలుగా మొత్తం మూడు లక్షల రూపాయలు అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులు రాయితీ వడ్డీ రేటు కేవలం ఐదు శాతంపై రుణ సదుపాయం పొందవచ్చని అయన సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతిఒక్కరూ ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని సి.ఎస్.సి కేంద్రాల ఆపరేటర్లు, గ్రామపంచాయతీల కార్యదర్శులను కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. గత ఐదేండ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రుణాలు పొందినవారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి/కుటుంబసభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు.

అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. 18 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు, అసంఘటిత రంగంలో కుటుంబ-కేంద్రీకృత సంప్రదాయ వ్యాపారాలలో నైపుణ్యం లేదా చేతివృత్తుల పనిలో నిమగ్నమై ఉన్నవారు, స్వయం ఉపాధి పొందిన వ్యక్తులుగా విశ్వకర్మ పథకం ద్వారా సహాయం పొందేందుకు అర్హులు అని జిల్లాలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ విశ్వకర్మ పథకం అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిఎం ఇండస్ట్రీస్ రవి కిరణ్, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శివ, అదనపు డిఆర్డిఏ లక్ష్మీనారాయణ, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఈడియం నరేష్, డిపిఎం అరుణ, మెప్మా మేనేజర్, సీఎస్సీ ఆపరేటర్లు, ఔత్సాహిక విశ్వకర్మలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డిపై పోటీకి సిద్ధం

◆ **సవాల్ విసిరిన ఎంపి అర్వింద్**



**నిజామాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి19:**

కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి బిజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచ లన సవాలు విసిరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిపై పోటీకి తాను సిద్ధమని అన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేకనే జీవన్ రెడ్డి సోదరుడు తనపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జీవన్ రెడ్డి నాకు తండ్రి సమానుడు. ఆయన ఎదురుపడిన ప్రతిసారి వంగి ఆశీర్వాదం తీసుకుంటాను. సీనియర్ నేతగా ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదు. జగిత్యాలలో బీజేపీ బలప డుతుండడాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. 2014 నుంచి ఇదే తనకు చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెబుతున్నారు. జీవన్ రెడ్డితో రాజకీయంగా కొట్లాడటానికి నేను సిద్ధం' అని నిజామాబాద్ ఎంపీ ధర్మ పురి అర్వింద్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో పార్టీలు, నేతల మధ్య పరస్పర మాటల దాడి పెరు గుతున్న విషయం తెలిసిందే.

## మంత్రి సురేఖకు డెంగ్యూ

◆ **ఇటినుంచే విధుల నిర్వహణ**

**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి19:**

తెలంగాణ అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. గత ఐదు రోజులుగా ఆమె జ్వరంతో బాధ పడుతున్నారు. జ్వరం తగ్గక పోవడంతో వైద్య పరీక్షలు నిర్వహించడంతో డెంగీ పాజిటివ్ (ఆనిణబీ ఈఆుస)గా నిర్ధారణ అయింది. డెంగీ జ్వరంతో బాధపడుతున్న కొండా సురేఖ.. తన మంత్రిత్వ శాఖల కార్యక్రమాలను హైదరాబాద్ లోని తన నివాసం నుంచే పర్యవేక్షిస్తున్నారు. రోవైపు ప్రతిష్టాత్మక మేడారం జాతర ప్రారంభం కానుండటంతో ఆ పనులపై ఫోకస్ చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ జ్వరంతో బాధ పడుతూనే మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుం టున్నారు. జాతర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలపై అధికారులకు అవసరమైన సలహాలు ఇస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆమె పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఆర్టీవో

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**



వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చిన ఆర్టీవో మానస సోమవారం ఎస్పి రక్షిత కే మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారిద్దరూ కాసేపు వనపర్తి జిల్లా అంశాలపై చర్చించుకున్నారు.




## ఇంటర్ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

◆ **కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

త్వరలో జరిగే ఇంటర్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. ఈనెల 28 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల తో పాటు మార్చి 18న ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సరిపడా బెంచీలు సమకూర్చడంతో పాటు సీసీ కెమెరాలు తాగునీరు విద్యుత్ బల్బులు మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచడం ప్రథమ చికిత్స లాంటి మౌలిక వసతులు సమకూర్చాలని కోరారు. పరీక్షలు నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని ఎట్టి పరిస్థితుల్లో చిట్టీలు మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## అయోధ్యకు తరలిన బిజెపి నాయకులు

### ప్రత్యేక పూజలో పాల్గొన్న పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**



అయోధ్యలో బాలరాముడిని దర్శించుకునేందుకు వనపర్తి పట్టణ బిజెపి నాయకులు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం నుండి తరలి వెళ్లారు. అయోధ్యకు వెళ్లే వాహనాలకు వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ప్రత్యేక పూజలు చేసి సాగనంపారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బంగారు శృతి గారిని గెలిపించాలని ఆ రాముని ఆశీస్సులు తీసుకొని రావాలని కోరినారు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో వనపర్తి అసెంబ్లీ నుండి 192 మంది కార్యకర్తలు రాముని అభిమానులు బయలుదేరినారుఅయోధ్య యాత్ర నిర్విఘ్నంగా పూర్తి చేసుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వంలో గత పదేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, అయోధ్య రామ మందిరం మోడీ వల్లనే సాధ్యమైనదని అన్నారు. జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు, రైల్వే లు మోడీ ప్రభుత్వం లో ఎంతో అభివృద్ధి చెందాయని, స్థిరమైన ప్రభుత్వం ఉన్నందువల్లనే దేశం అభివృద్ధి సాధ్యమైందని, దీనికి కారణమైన నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడానికి అయోధ్య బాల రాముడు ఆశీస్సులు అందించాలని దేవుని కోరారు. పీఎం రాము రామ్ రెడ్డి మధు రెడ్డి బక్క శీను అయోధ్యకు బయలుదేరినాడు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బాసనేట్టి శ్రీనివాసులు బిజెపి జిల్లా కార్యదర్శి సిత్తారి ప్రభాకరు పూతలపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## బీసీ కులగణన తీర్మానం చరి త్రాత్మకం..

◆ **బిసి కుల గణన చేయాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి..**

◆ **బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి..**

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 19:**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున బీసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి బీసీ కులగణన తీర్మాణంపై ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి మాట్లాతూ అసెంబ్లీలో బీసీ సమగ్ర కులగణన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొంద టంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్లకు ధన్యవాదాలు తెలియజేశారు, కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో పేర్కొన్న విదంగా కులగణనకు అసెంబ్లీ తీర్మానం చేసింది అన్నారు, దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేయాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. బిసి కుల గణనకు ఆమోదం తెలుపని పార్టీలను వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు.

## ఈ నెల 29లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి

◆ **జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్**

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 19:**



నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న తెల్ల రేషన్ కార్డు ఆహార భద్రత కార్డుల ఈ-కేవైసీ చేయించుకునేందుకు ఈ నెల 29వ తేదీ వరకు ఉన్న గడువును సద్వినియోగం చేసుకొని, సంబంధిత రేషన్ డీలర్ల వద్ద ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు సంబంధించిన రేషన్ డీలర్ల వద్ద ప్రభుత్వం విధించిన గడువులోగా ఈకేవైసీ ని చేయించుకోకుంటే మార్చ్ మాసానికి సంబంధించిన రేషన్ బియ్యాన్ని నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 2,37,822 తెల్ల రేషన్ కార్డులకు గాను,7,50,269 మంది కుటుంబ సభ్యులు ఉండగా ఇప్పటివరకు 4,88,047 మంది ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోగా ఇంకా 2,62,222 మంది ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉందని వారందరూ తప్పనిసరిగా ఈనెల 29వ తేదీ లోగా 100% ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు

◆ **పరిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ చేసిన కార్పొరేటర్ ముద్దం**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:**

కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజల మనిషి అని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు సుమారుగా 400 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... మాధవరం కృష్ణారావు ఇలాంటి జన్మదిన వేడుకలను, మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రీ లావణ్య జంగయ్య, ఏనుగుల తిరుపతి మన్నె ఉదయ్, ఎజాజ్ భైయ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షుడు ఇర్ఫాన్ భాయ్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత, డివిజన్ ఎస్సీ సెల్ అధ్య క్షుడు బుర్రి యాదగిరి, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, కృష్ణారెడ్డి రాజ్ గౌడ్, పిట్ల రాజు, పోచయ్య, జెకే బాయ్, అశోక్, ఉమక్క, దుర్గ, దేవి, రోజా పాల్గొన్నారు.





## బంజారాల ఐక్యతను చాటి చూపిద్దాం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 19:**

ఫిబ్రవరి 24వ తేదీన మిర్యాలగూడ నియోజకవర్గంలో అధికారికంగా నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుక పై ఆర్.డి.ఓ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ గిరిజనులకే కాదు ఎంతో మంది హైదవులకు ఆరాధ్య దైవం వారి జీవితం ఎంతో మంది కి ఆదర్శం అని అన్నారు. వారి జయంతి వేడుకలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం చాలా ఆనందించదగిన విషయం అని అన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో ఫిబ్రవరి 24న అధికారికంగా నిర్వహించబోయే జయంతి వేడుకల్లో గిరిజన సోదరులు అధికసంఖ్యలో రాజకీయాలకు అతీతంగా గిరిజనుల ఐక్యతను చాటి చెప్పే విధంగా పాల్గొనాలని అన్నారు. మన మిర్యాలగూడ నియోజకవర్గ గిరిజనుల ఐక్యత గురించి ఇక్కడ మనం నిర్వహించే శ్రీ సంత్ సేవా లాల్ జయంతి వేడుకల గురించి రాష్ట్రం మొత్తం మాట్లాడుకునేలా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి శివాజీ విశేష కృషి

◆ **నియోజకవర్గ వ్యాప్తంగా శివాజీ జయంతి వేడుకలు**

◆ **కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

శివాజీ భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరని, ఈ పేరు వింటే హిందూ మతం పులకించిపోతుందని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం, న్యూ బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, 4వ వార్డ్ పికెట్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో, జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బోయిన్ పల్లిలో జరిగిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా జంపన ప్రతాప్ హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... మొఘలుల దాడుల నుండి హిందూ మతాన్ని రక్షించిన ఘనత ఈ మరాఠా యోధునికే దక్కుతుందని, తన యుద్ధ తంత్రాలతో బీజాపుర, గోల్కొండ సుల్తానులు మొఘలులకు ముచ్చెమటలు పట్టించారన్నారని తెలిపారు. గురువు సమర్థ రామదాసు, తల్లి జిజియా బాయి, బోధనలతో హిందూ మత సంరక్షణకు కంకణం కట్టుకున్నాడు. మత సామరస్యానికి పాటుబడుతు సైనిక వ్యవస్థలో ఎంతోమంది ముస్లిములకు సముచిత స్థానం కల్పించారన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ.అర్ హాస్పిటల్ ఎండి నందకిషోర్, సంక్షేమ సంఘ అధ్యక్షుడు బి. దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్. శశిరాజ్ యాదవ్, దాదారావ్, ప్రకాష్ యాదవ్, ముత్యాలు, మల్లేష్ యాదవ్. జ్ఞాన్ ప్రకాష్. ముకేశ్ యాదవ్, జాజుల క్రాంతి, వరప్రసాద్, పేరుక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## విభిన్న కథాంశం

# ‘ఒక పథకం ప్రకారం’

**వినోద్ విజయన్ ఫిలిమ్స్,** విహారి సినిమా హౌజ్ బ్యానర్స్‌పై సాయిరామ్ శంకర్, అశీమా నర్వాల్, శృతీ సోధిలు హీరోహీరోయిన్లుగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చిలో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ.. ‘విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుందన్నారు. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిద్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారన్నారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలై మొదటి పాట 'ఒసారిలా రా' మంచి రెస్పాన్స్ అందుకుందని, డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్, సౌండ్: ఎస్ రాధా కృష్ణన్, మేకప్: పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నిషియన్స్ గా పనిచేశారన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇంటి నెంబర్ 13

**కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి** హారర్ థ్రిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్న దర్శకుడు పన్నా రాయల్'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా మార్చి 1న రిలీజ్ అవుతోండగా ఈ చిత్రంతో పన్నా రాయల్ హ్యాట్రిక్ కొడతారని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. డిఫరెంట్‌గా ఉన్న టైటిల్.. అంతే డిఫరెంట్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆడియన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. మార్చి 1న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో 'ఇంటి నెం.13' రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను దర్శకుడు పన్నారాయల్ వివరిస్తూ 'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హారర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. ఈ సినిమాలోని మిస్టరీ, సస్పెన్స్ ఆడియన్స్‌ని కట్టి పడేస్తాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హారర్ జోనర్‌లో 'ఇంటి నెం.13' డెఫినెట్‌గా ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్‌పాయింట్ అని చెప్పొచ్చన్నారు. ఈ తరహా సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో విజువల్ ఎఫెక్ట్స్ చేయించామన్నారు. ఈ సినిమాకి మరో ప్లస్ పాయింట్ వినోద్ యాజమాన్య మ్యూజిక్ అని తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తాడన్నారు. స్జబెక్ట్ విపరీతంగా నచ్చడం వల్ల ఔట్‌పుట్ అద్భుతంగా ఉండాలన్న ఉద్దేశంతో నిర్మాత హేసన్ పాషాగారు ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా ఒక మంచి ప్రొడక్ట్‌ని బయటికి తెచ్చారని, మేం అనుకున్న దానికన్నా సినిమా చాలా బాగా వచ్చింది' అన్నారు. ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ చూడని ఒక కొత్త తరహా చిత్రం 'ఇంటి నెం.13'. అతని గత చిత్రాలను ఎంత బాగా తీసారో వాటిని మించే స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారన్నారు. మార్చి 1న ఈ డిఫరెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. ఈ సినిమాను తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నవీద్‌బాబు, శివాంగి మెహ్రా, ఇర్ఫాన్, నికీషా, ఆనంద్ రాజ్ (ఒనిజీనిట ఖీజీతీ), తనికెళ్ళ భరణి, పృధ్విరాజ్, నెల్లూరు సుదర్శన్, శివన్నారాయణ, సత్యకృష్ణ, విజయ రంగరాజు, రవివర్మ, దేవియాని ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమాకు

**సంగీతం:** వినోద్ యాజమాన్య.
**సినిమాటోగ్రఫీ:** పి.ఎస్.మణికర్ణన్.
**ఎడిటింగ్:** సాయినాథ్ బద్వేల్.
**కొరియోగ్రఫీ:** కె.శ్రీనివాస్.
**మాటలు:** వెంకట్ బాలగోని, పన్నా రాయల్.
**పాటలు:** రాంబాబు గోశాల
**నిర్మాత:** హేసన్ పాషా, కథ, స్క్రీన్‌ప్లే.
**దర్శకత్వం:** పన్నా రాయల్.






# రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్..

**రామ్ చరణ్ హీరోగా** 'ఉప్పెన' ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కథా చర్చలు, మ్యూజిక్ సిటళట్టింగ్స్ పూర్తయ్యాయి. అయితే ఈ చిత్రం లో హీరోయిన్ ఎవరు? అని కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేరు బయటి కొచ్చినా ఎక్కువ వినిపించిన పేరు మాత్రం అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్‌దే. రామ్‌చరణ్‌తో జాన్వీ జోడీ కట్టనుందనే వార్త చాలారోజులుగా హల్‌చల్ చేస్తోంది. ఇప్పుడు అదే నిజమైంది. 'ఆర్‌సీ16' చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా జాన్వీకపూర్ నటించనుంది. ఈ విషయాన్ని తన తండ్రి బోనీకపూర్ వెల్లడించారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'త్వరలో జాన్వీకపూర్ చరణ్‌తో నటించనున్న చిత్రం త్వరలోనే ప్రారంభం కానుంది' అని స్వయంగావెల్లడించారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజ ర్' చిత్రంలో నటిస్తున్నారు. ఆ షూటింగ్ పూర్తయ్యాక 'ఆర్‌సీ16' ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుం దని టాక్ వినిపిస్తోంది. నేటివిటీ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రం తన కెరీర్‌లో అత్యుత్తమ చిత్రం కానుందని గతంలో చరణ్ తెలిపారు. ఇదొక అద్భుతమైన మట్టి చిత్రమని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే! జాన్వీకపూర్ 'దేవర' చిత్రంలో టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. ఇది ఆమెకు తెలుగులో రెండో సినిమా కానుంది. అయితే జాన్వీ కపూర్ ఈ చిత్రంలో ఖరారైందని బోనీ కపూర్ వెల్లడించినప్పటి నుంచి రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. జాన్వీని హీరోయిన్‌గా తీసుకోవడం పట్ల అభిమానులు నిరాశలో ఉన్నారు. ఆమె గ్లామర్ పాత్రలకు తప్ప నేటివిటీ కథలకు సూట్ కాదని కామెంట్లు చేస్తున్నారు.